క్లుప్తంగా

శౌర్య ప్రశిక్షణకు తరలిన బజరంగ్‌దళ్ నాయకులు



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండలానికి చెందిన బజరంగ్‌దళ్ నాయకులు శనివారం శౌర్య ప్రశిక్షణ కార్యక్రమానికి తరలివెళ్లారు. 10 రోజుల పాటు సిద్దిపేటలో నిర్వహించే శౌర్య ప్రశిక్షణ కార్యక్రమానికి మండలానికి చెందిన బజరంగ్‌దల్ నాయకులు వెళ్లారు. కార్యక్రమంలో బజరంగ్‌దల్ నాయకులు నవీన్, వినోద్ తదితరులున్నారు.

రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఆయా గ్రామాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో ఖరీఫ్ సీజన్ కోసం జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. లింగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 666 బస్తాలు, నల్లమడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 166 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. 60 శాతం సబ్సిడీతో 30 కిలోల బస్తా రూ.1,116 చెల్లించి తీసుకెళ్లాలని కోరారు.

ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి కృషి చేస్తా



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జహీరాబాద్ ఎంపి బీబీపాటిల్ అన్నారు. ఆయన శనివారం తాడ్వాయి మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి జయంతికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో తిరిగి మోదీ మూడోసారీ ప్రధాని కావడం ఖాయమన్నారు. అందరి సహకారంతో జహీరాబాద్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలుస్తానన్నారు. ఆర్యవైశ్యులు బీబీపాటిల్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమేష్, మండల అధ్యక్షుడు గంగాచరణ్, తాడ్వాయి అధ్యక్షుడు పార్శికిశోర్, రాములు, రాజు, భాస్కర్, శశిబాబు తదితరులున్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాడ్వాయి ఆర్ఐ లక్ష్మణ్ అన్నారు. కనకల్ శివారులో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. రైతుల నుంచి కొనుగోలు చేసి వరిధాన్యం రైస్‌మిల్లర్లకు చేరాగానే రైతుల ఖాతాలో డబ్బులు పడేలా చూడాలన్నారు. సీఈవో భూపతిరెడ్డి, కొనుగోలు నిర్వాహకులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాటిపత్రిల అందజేత



రామారెడ్డి : రామారెడ్డి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన కిషన్ యాదవ్ 20 మంది నిరుపేదలకు తాటిపత్రిలను అందజేశారు. గొల్లపలిల్ గ్రామంలో అకాల వర్షాల ఇళ్లు ఊరుస్తున్నాని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా 20 మందికి తాటిపత్రిలను అందజేసినట్లుగా కిషన్ యాదవ్ తెలిపారు. గ్రామంలో అవసరం ఉన్న వారికి ప్రభుత్వం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే అండగా నిలుస్తారని కిషన్‌యాదవ్ భరోసా కల్పించారు.

బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు ఖాతాదారుడు మత్తమాల సిద్ది రాములు మృతి చెందడంతో అతడి కుటుంబ సభ్యులకు మేనేజర్ సందీప్ రూ. 2 లక్షల చెక్కును అందించారు. ఖాతాదారులు ఏటీఎంల ద్వారా మూడు నెలలకొకసారి డబ్బులను డ్రా చేయడం వల్ల ఖాతాదారులకు ఏటీఎం ఇన్సూరెన్సు పథకం వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులున్నారు.

వైభవంగా కన్యకాపరమేశ్వరి జయంతి



వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతిని శనివారం జిల్లావ్యాప్తంగా వైశ్యులు వైభవంగా నిర్వహించారు. మహిళలు కలశాలతో ర్యాలీలు తీశారు.



బీర్కూరులో వాసవీ దేవికి పూజలు చేస్తున్న మహిళలు



లింగంపేటలో వాసవీమాత చిత్రపటాన్ని ఊరేగిస్తున్న వైశ్యులు



పిట్లం ఆర్యవైశ్య సంఘంలో..



భిక్కనూరులో మహిళల పూజలు



తాడ్వాయి మండల కేంద్రంలో కలశాలతో మహిళల ర్యాలీ



ఎల్లారెడ్డి పట్టణంలో..

రక్తదానం మహాగొప్పది

లింగంపేట(ఎల్లారెడ్డి): పదిహేడు ఏళ్లుగా నిరంతరాయంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని పర్మళ్లలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 78మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ అధ్యక్షుడు శ్రీకాంత్ ఇప్పటిదాకా 50సార్లు రక్తదానం చేయడం భేష్ అన్నారు. కార్యక్రమంలో రక్తదాతల సమూహం సభ్యులు డాక్టర్ బాలు, డాక్టర్ వేదప్రకాష్, కిరణ్, వెంకటరమణ, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులున్నారు.



రక్తదానం చేస్తున్న యువకులు

సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు

ఎల్లారెడ్డి : పట్టణంలోని 33 కేవీ సబ్‌స్టేషన్‌లో శనివారం సిబ్బంది మరమ్మతులు నిర్వహించారు. ప్రతినెలా 3వ శనివారం సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ సరఫరాను నిలిపేసి మరమ్మతులు నిర్వహించినట్లు ఏఈ సత్యనారాయణగౌడ్ తెలిపారు. మండలంలోని 8 సబ్ స్టేషన్లలో మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. లైన్‌మెన్లు సూర్యా, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

మహిళా సంఘాల ఖాతాలను అప్‌డేట్ చేయాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మహిళా సంఘాలకు సంబంధించిన ఖాతాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని డీపీఎం సుధాకర్ అన్నారు. శనివారం నాగిరెడ్డిపేట ఐకేపీ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలను అందించాలని, అధికారులు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు కార్యక్రమంలో ఏపీఎం జగదీష్ తదితరులున్నారు.

రైస్‌మిల్లర్లు సహకరించాలి



మాట్లాడుతున్న ఆర్డీవో రమేశ్ రాథోడ్

బాన్సువాడ : వరి ధాన్యం కుప్పలను తొలగించడం కోసం రైస్ మిల్లు యజమానులు లారీలను, గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచుకోవాలని, రైతులకు సహకరించాలని ఆర్డీవో రమేశ్ రాథోడ్ అన్నారు. బాన్సువాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో శనివారం రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద తూకం బస్తాలను,వాహనాలను అందించానలి రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు.

తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏఈవో మధుసూదన్

నిజాంసాగర్(జుక్కల్): అకాల వర్షాలకు తడిసిన వరిధాన్యాన్ని ఆరబెటిన్ట తర్వాతే విక్రయాలు జరుపాలని క్లస్టర ఏఈవో మదుసూదన్ రైతులకు సూచించారు. శనివారం మహమ్మద్ నగర్ మండలంలోని కొమలంచ గ్రామ కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యంలో తాలు లేకుండా శుభ్రం చేసిన తర్వాత తూకాలు చేస్తే, తరుగు పేరిట రైస్ మిల్లర్లు ఇబ్బంది పెట్టరన్నారు.

గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలి



రామారెడ్డి : గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. రామారెడ్డి మండలంలోని రెడ్డిపేట, జగదాంబ తండా పంచాయతీలలోని కంపోస్ట్ చెడ్డును డీపీవో శ్రీనివాస్, ఇన్‌చార్జి డీఎల్పీవో సురేందర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తడి పొడి చెత్తను సేకరించే విధానాలు, చెత్త సేకరణకు చర్యలను పంచాయతీ కార్యదర్శులు నుంచి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రామారెడ్డి ఎంపీడీవో సవిత, పంచాయతీ కార్యదర్శులు నరేష్ అరవింద్ రెడ్డి పాల్గొన్నారు.

నీటి ట్యాంకులు బిగించిన సిబ్బంది



బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని సింగిల్ ఫేస్ మోటర్ల దగ్గర పంచాయతి అధికారులు ప్లాస్టిక్ ట్యాంకులను బిగించారు. శనివారం కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ పనులను పరిశీలించారు. మోటార్ల వద్ద వృథాగా పోతున్న తాగునీటి వద్ద ట్యాంకులు బిగించి వృధాను అరికట్టాలని కలెక్టర్ ఆదేశించారని, మండల కేంద్రంలో 8 చోట్ల ట్యాంకులు అవసరం ఉందని గుర్తించామని, రెండు రోజుల్లో పనులు పూర్తవుతాయన్నారు.

పారిశుధ్య పనులపై దృష్టి సారించాలి




నిజాంసాగర్(జుక్కల్) : వర్షాలు కురుస్తున్నందున సంపూర్ణ పారిశుధ్య పనులపై జీపీ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్‌చార్జి ఎంపీవో యాదగిరి సూచించారు. శనివారం జుక్కల్ మండలం హంగర్గ జీపీని సందర్శించారు. వన నర్సరీల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శి అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

హౌస్‌వైరింగ్‌లో యువతకు ఉచిత శిక్షణ

కామారెడ్డి అర్బన్ : డిచ్‌పల్లి ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈనెల 20వ తేదీ నుంచి నెల రోజుల పాటు 19 నుంచి 45 ఏళ్ల మధ్య ఉన్న వారికి హౌస్ వైరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. 30 రోజుల శిక్షణలో ఉచిత భోజనం, వసతి కల్పిస్తారన్నారు. ఆసక్తిగల వారు 08461–295428 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి టౌన్ : పట్టణంలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు చౌహాన్ వినోద్ శనివారం డీఈవో ఎస్ రాజుకు వినిపత్రం అందజేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని, తక్షణమే సెంటర్లపై చర్యలు తీసుకోవాలన్నారు.

డిస్ట్రిబ్యూటరీ కాలువలో తవ్వకాలు



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలం బొప్పాస్ పల్లి గ్రామంలో నిజాంసాగర్ ప్రధాన కాలువ 26వ నెంబరు డిస్ట్రిబ్యూటర్ కాలువపై శుక్రవారం అర్ధరాత్రి రెండు జేసీబీలతో తవ్వారు. అయితే ఇప్పటికే కాలువను సీసీ చేయించారు. కాని ఓ రైతు పైప్‌లైన్ కోసం కాలువను తవ్వారు. నీటిపారుదల శాఖ అధికారి షరీఫ్ ను వివరణ కోరగా తమ వద్ద అనుమతి తీసుకోలేదన్నారు.

నిరాశపరిచిన ఇంటర్ ఫలితాలు

- మద్నూర్ కళాశాలపై పర్యవేక్షణ కరువు
- విద్యార్థులపై పడిన ప్రభావం

మద్నూర్(జుక్కల్) : ఇంటర్ ఫలితాలు పూర్తిగా నిరాశ కలిగించాయి. గతేడాది వరకు మెరుగైన ఫలితాలు వచ్చినా, ప్రస్తుతం పరిస్థితి భిన్నంగా మారింది. మండల కేంద్రంలోని రాంసుఖ్ బాల్‌ముకుంద్ ఇనాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలు నిరాశపర్చాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువవడంతో ఉత్తీర్ణత శాతం పూర్తిగా పడిపోయిందని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇంటర్ ఫలితాలను చూసి కళాశాలలో చేరడానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. ఇంటర్ ఫస్టియర్‌లో మొత్తం 94 మంది విద్యార్థులు పరీక్షలకు రాయగా కేవలం 9 మంది విద్యార్థులు పాసయ్యారు. ఇంటర్ సెకండియర్‌లో మొత్తం 101 మందికి కేవలం 20 మంది విద్యార్థు లు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. కళాశాలలో కొందరు లెక్చరర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఫలితాలు ఇలా వచ్చాయంటూ విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. ఏదేమైనా ఫలితాలపై ఉన్నతాధికారులు పూర్తి సమీక్ష చేయాల్సి ఉందంటున్నారు.



మద్నూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

కామారెడ్డి టౌన్ : బిచ్కుంద మండలం నెమిలి గ్రామ పరిధిలో ఉన్న మంజీరా నదిలో చేపడుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని గ్రామానికి చెందిన కొందరు రైతులు శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 5 మీటర్ల లోతు వరకు ఇసుక తవ్వడంతో తమ వ్యవసాయ బోర్లు వట్టిపోతున్నాయన్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు వినోద, గంగాధర్, సాయిలు, మల్లయ్య తదితరులున్నారు.

రేపు మున్నూరుకాపు విద్యార్థులకు సన్మానం

కామారెడ్డి అర్బన్ : ఎస్సెస్సీ, ఇంటర్‌లో ప్రతిభ చూపిన మున్నూరుకాపు విద్యార్థులను ఈనెల 20న సోమవారం ఉదయం 10 గంటలకు కామారెడ్డి వశిష్ట డిగ్రీ కళాశాలలో అభినందించనున్నట్లు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం అంజయ్య, పి అంజయ్య తెలిపారు. జిల్లాలోని మున్నూరుకాపు ఉత్తమ విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

‘పిల్లలకు భారతీయ సంస్కృతిని నేర్పాలి’



వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

కామారెడ్డి అర్బన్/కామారెడ్డి టౌన్ : పిల్లలకు చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, విలువలు, ఆధ్యాత్మిక, సాంకేతిక పరిజ్ఞానం అంశాలు నేర్పడం ద్వారా భవిష్యత్తులో ఉత్తమ సమాజ నిర్మాణం జరుగుతుందని అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్) హరేకృష్ణ కామారెడ్డి కేంద్రం ఇన్‌చార్జి వెంకటదాస్ ప్రభు అన్నారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో 25 రోజులుగా చిన్నారులకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చే సిన ముగింపు సమావేశం వెంకటదాస్ ప్రభు మాట్లాడారు. పిల్లలకు భగవద్గీత శ్లోకాలు, భక్తి పాటలు, నృత్యాల పోటీలు నిర్వహించి విజేతలకు బ హుమతులు అందజేశారు. అన్నప్రసాద వితరణ చేశారు. ప్రతి ఆదివారం పిల్లలకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆసక్తిగల పిల్లలు కుటుంబసభ్యులతో రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డిలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎర్రమన్ను కుచ్చ కాలనీలో ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణులు స్వామి చిత్ర పటం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఉన్నారు.

బూర్గుల్‌లో..



నిజాంసాగర్(జుక్కల్): నిజాంసాగర్ మండల కేంద్రం,బూర్గుల్ గ్రామంలో శనివారం మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. వేకువ జాము నుంచి బ్రహ్మంగారి మఠం, ఆలయాల వద్ద భక్తులు ప్రత్యేక అన్నదానం నిర్వహించారు.

21 నుంచి సిద్దరామేశ్వరాలయంలో వాస్తు హోమ పూజలు

భిక్కనూరు : దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు శ్రీ సిద్దరామేశ్వరాలయంలో ఈనెల 21వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఉడిపి పండితుల ఆధ్వర్యంలో వాస్తు హోమ పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి శనివారం తెలిపారు. హైకోర్టు న్యాయవాది పెద్ద బచ్చగారి రాంరెడ్డి–కృష్ణవేణి దంపతుల సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

బీబీపేట: మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీర బ్రహ్మేంద్ర స్వామి సమాధైన సందర్భంగా అవుసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు నిర్వహించి అక్కడకు వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

నేడు హనుమత్ కల్యాణోత్సవం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి ఆర్‌బీ నగర్ ఇష్టకార్యసిద్ధి అంజనేయస్వామి ఆలయ 7వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం సువర్చలా సహిత హనుమత్ కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు బాల్‌కిషన్, దేవాచారి, కిషన్‌గౌడ్ తెలిపారు. వేదపండితులు జి ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించే కల్యాణోత్సవానికి భక్తులు రావాలన్నారు.

కోటి శివలింగాల తయారీ ప్రారంభం

భిక్కనూరు : ఉత్తరప్రదేశ్‌లో ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వారణాశి (కాశీలో) ప్రతిష్ఠింపజేసే కోటి పార్థివ శివలింగాల తయారీ కార్యక్రమాన్ని భిక్కనూరు శ్రీనగరేశ్వరాలయంలో శనివారం ప్రారంభించారు. పార్థివ శివలింగాలను ప్రతిష్ఠించే కార్యక్రమాన్ని చేపట్టిన గోలి అశోక్‌గుప్తా సహకారంతో భిక్కనూరులో మట్టితో శివలింగాల తయారీని ప్రారంభించారు. ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు మట్టితో శివలింగాలను తయారు చేస్తారని ఆసక్తి గల మహిళలు పాల్గొనవచ్చని కార్యక్రమ భిక్కనూరు ఇన్‌చార్జి చీకోటి ప్రభాకర్ తెలిపారు.



శివలింగాలను తయారు చేస్తున్న మహిళలు

జాతీయ స్థాయి మానసిక ఆరోగ్య శిక్షణకు ఎంపికలు



సర్టిఫికెట్ అందుకుంటున్న వంగ రాహుల్‌కుమార్

కామారెడ్డి టౌన్/ బీబీపేట : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ ఆధ్వర్యంలో బెంగళూరులో శనివారం జరిగిన జాతీయ స్థాయి మానసిక ఆరోగ్య, వ్యాధిగ్రస్తుల, ఆత్మహత్యల నివారణ శిక్షణకు జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమ సామాజిక కార్యకర్త డాక్టర్ వంగ రాహుల్ కుమార్, బీబీపేట మండల కేంద్రానికి చెందిన డా టి సంతోష్ హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకుని సర్టిఫికెట్ అందుకున్నారు. ఆత్మహత్యల నివారణకు, మానసిక ఆరోగ్య, వ్యాధిగ్రస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని వారన్నారు.



సర్టిఫికెట్ అందుకుంటున్న సంతోష్

జుక్కల్ ఎమ్మెల్యేకు మంత్రి పదవివ్వాలి



పిట్లం(జుక్కల్): రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో విద్యావంతుడైన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్‌కు మంత్రి పదవి ఇవ్వాలని జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమీటి అధ్యక్షుడు బొడ్లరాజు పేర్కొన్నారు. ఆయన శనివారం మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ కావడంతో ఇప్పటి వరకు ఒక్క మంత్రి పదవి రాలేదన్నారు. ఈసారైనా ఎమ్మెల్యేకు మంత్రి పదవివ్వాలన్నారు.

మలిదశ ఉద్యమకారుడికి సన్మానం



బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలో శనివారం మలి దశ తెలంగాణ ఉద్యమ కారుల అధ్యక్షుడు నరాల సుధాకర్‌ను బాన్సువాడ మలిదశ ఉద్యమకారుల ఫోరం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉడుత గంగాధర్, చందు, కృష్ణ, దేవేందర్, రాజు, భీమానాయక్, విజయ్ పాల్గొన్నారు.